# మనం వరంగల్

## ఉమ్మడి జిల్లా అనుబంధం

ఆదివారం, అక్టోబర్ 29, 2023 పేజీలు :




# ఇద్దరు కలిసి పని చేస్తే రాష్ట్రంలోనే మొదటి స్థానం

**-ఎర్రబెల్లి దయాకర్ రావు**





**స్టేషన్ఘన్పూర్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి డాక్టర్ తాటికొండ రాజయ్య కలిసి పని చేస్తే రామన్న శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో రాష్ట్రంలోనే మొదటి స్థానం కడియం శ్రీహరి పొందుతాడని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కడియం శ్రీహరి, టీడీపీ హయాంలో దేవాదుల మొదలు పెట్టాడుహరీష్ రావు పూర్తి చేశాడు రాజయ్య తన ప్రజలు కార్యకర్తలని కాపాడుకోవాలని అన్నాడు శ్రీహరి గెలుపు కోసం పని చేస్తా అన్నాడు

కడియం శ్రీహరి ని గెలిపించుకోవాలి ఉపముఖ్యమంత్రి పదవి పోయిన దయాకర్ ను గెలిపించాను

ఎమ్మెల్యే రాజయ్య ...........

తెలంగాణ సాధన కోసం అధికార పార్టీ ని వదిలి ఇంటింటికి తిరిగి, 33 మెజారిటీతో గెలిచాను ప్రతీ రోజు, కేసీర్ గారి పిలుపుతో ప్రజలల్లోకి వెళ్లాను, పల్లె నిద్రలు చేస్తూ ప్రజలతో గడిపాను 2004 కు ముందు కడియం శ్రీహరి జిల్లా కాబినెట్ మినిష్టర్ గా ఉండి అభివృద్ధి చేయడం వాస్తవం నియోజకవర్గం లో రిజర్వాయర్లు, చెక్ డ్యాము లకు నిధులు ఇచ్చిన ఘనత హరీష్ రావు ది విద్యారంగంలో ఎడ్యుకేషన్ హబ్ గా తయారయ్యింది మహిళా డిగ్రీ కళాశాల మంజూరు. చేయించుకున్నాము మన నియోజక వర్గం ఇండస్ట్రియల్ కొరిడార్ గా తయారయ్యింది 100 పడకల ఆసుపత్రి ని సాధించుకున్నాము . ఇప్పుడు నియోజకవర్గం -మిగతా 2లో

# కడియంను తరిమికొట్టే రోజులు వచ్చాయి

**-డబ్బులు, మద్యం కు అమ్ముడు పోవద్దు**

**-మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలి, అప్పుడే అభివృద్ధి**

**స్టేషన్ ఘణపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర**



**లింగాల ఘనపురం, అక్టోబర్ 28, మనం న్యూస్ :** ముప్పై సంవత్సరాలు రాజకీయం చేసిన కడియం శ్రీహరి కేవలం అతని స్వార్థ రాజకీయం కోసమే అధికారం కావాలె తప్ప, ప్రజాసమస్యలు పరిష్కారం చేయటానికి కాదని, అలాంటి నాయకున్ని ప్రజలు తరిమికొట్టే రోజులు వస్తున్నాయని కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని క్రిష్టగూడెం, నాగారం గ్రామాలలో శనివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఇందిర మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని, రాష్ట్రం అవతరణ తరువాత ఏమి మారలేదని ఎక్కడవేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. లిక్కర్ స్కైమ్ తో కవిత కోట్లు కూడబెట్టుకుందని, కవితతోనే బతుకమ్మ పండుగ వచ్చిందా, తెలంగాణా ఆడపడుచులు అంతకు ముందు పండుగ జరుపుకోలేదా అని ఆమె విమర్శించారు, ఇందిరమ్మ రాజ్యం లోనే గ్రామాలు, అన్ని విధాలుగా అభివృద్ధికి అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అధికారం లోనికి రాగానే అమలు పరుస్తామని తెలిపారు. మళ్ళీ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాటలు నమ్మి ఓటు వేసి మోసపోవద్దు అని ప్రజలను కోరారు. మహిళా అభ్యర్థి గా వచ్చాను ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ (నర్సింహులు), రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కిసరా దిలీప్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పోరెడ్డి మల్లారెడ్డి, స్టేషన్ ఘనపూర్ యూత్ అధ్యక్షులు బస్వాగాని అనిల్ కుమార్, మండల కోఆర్డినేటర్ సదానందం, మహిళ మండల అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, సర్పంచ్ లు విజయమనోహర్, బోట్ల భాస్కర్, ఎంపిటిసి బిక్షపతి, మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ నీలం మోహన్, యూత్ మండల అధ్యక్షులు సంపత్, నాయకులు కొడే ఆంజనేయులు, మల్లయ్య తదితరులు నాయకులు పాల్గొన్నారు.

**- ఇందిర తో వృద్ధురాలి ఆవేదన...........**

మండలంలోని నాగారం గ్రామంలో ప్రజాసమస్యలు తెలుసుకునేదుకు కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర సమావేశం నిర్వహించగా, ఆ క్రమంలో గ్రామానికి చేందిన మేకల లచ్చమ్మ అనే మహిళ వృద్ధురాలు మాట్లాడుతూ నా భర్త చనిపోయి ఐదు సంవత్సరాలు అవుతుందని అప్పటినుండి నాకు బిఆర్ఎస్ ప్రభుత్వం పింఛన్ కూడా మంజూరు చేయలేదని, ఎన్ని దరఖాస్తులు చేసిన ఏమి లాభం లేదని వాపోయారు. అదేవిధంగా మా గ్రామంలో ఇందిరమ్మ పథకం లో వచ్చిన ఇల్లులు తప్ప, కేసీఆర్ ప్రభుత్వం లో ఏ డబుల్ బెడ్ రూమ్ లు రాలేదని వాపోయారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి చేందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# సింగపురం ఇందిరను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**- కోళ్ల రవి గౌడ్**



**రఘునాథపలి, అక్టోబర్ 28, మనం న్యూస్ :** ఈరోజు కంచనపల్లి, రామన్నగూడెం, గ్రామాల్లో ముఖ్య నాయకులతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ మాట్లాడుతూ నవంబర్ 30 న జరిగే ఎలక్షన్లలో స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర చేతి గుర్తుకే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను మండలంలోని ప్రతి గడప గడపకు తెలియజేస్తూ ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తకు ఉంటుందని తెలియజేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు ఉచిత విద్యుత్తు, రైతుల రుణమాఫీ, విద్యార్థులకు ఫీజు రిమైండ్ మెంట్, పేదలకు అందరికీ ఆరోగ్యశ్రీ, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అలాగే రాబోయే ప్రభుత్వములో మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500 రూపాయలు చొప్పున, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, రైతు భరోసా పేరుతో రైతులకు 15000 రూపాయలు, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇల్లు కట్టుకునే ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలు, విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఐదు లక్షల రూపాయలు, చేయూత పథకం ద్వారా ఇంట్లో ఉన్న భార్యా భర్తలకు 5000 రూపాయలు ఇచ్చుట గాను, ఒక్కరు ఉన్నట్టయితే 4000 రూపాయలు ఇచ్చుటగాను, కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, లింగాల జోగారెడ్డి, గూడెల్లి సురేష్, మండల యువజన అధ్యక్షుడు గొల్లూరి పృధ్వీరాజ్ లోనే రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సోమాజి, పురుషోత్తం, బుచ్చిరెడ్డి, చంద్రారెడ్డి, యాకూబ్, కొడగాని మహేష్, వంగ సంపత్ గౌడ్, కడుదుల రాజు, కొనకటి హరీష్, పరుష సిద్దేష్, వంగ రవి, సురావ్ సారంగి పాల్గొన్నారు.


# భద్రకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు ర్వహించిన నాయిని



**వరంగల్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ రోజు భద్రకాళి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. భద్రకాళి అమ్మవారి దయతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఈ రోజు నేను పార్టీ బి-ఫారం తీసుకోబోతున్నాను. గత 37 సంవత్సరాలుగా నిస్వార్థంగా పార్టీకి సేవ చేస్తూ వచ్చాను. అందుకే నా కష్టాన్ని అర్థం చేసుకొని ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం దక్కినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. గత 30 సంవత్సరాలుగా ప్రతిపక్ష పార్టీలు నాపై ఎన్ని కేసులు పెట్టిన నేను ఎప్పుడు భయపడ లేదు. నాకు ధైర్యం ఇచ్చి నాకు తోడు ఉంది నాకు సహకరించినందుకు నేను ఎప్పుడు మీకు రుణ పడి ఉంటాను అని అన్నారు. ఎక్కడ నాయిని రాజేందర్ రెడ్డికి టికెట్ వస్తదో అని ప్రతిపక్ష పార్టీలకు భయం పట్టుకున్నది. అందుకే నిరాధారణమైన ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా నాపై అసత్య ప్రచారం చేస్తూ వచ్చారు. నాపై ఉన్న ఆరోపణలు నిరూపిస్తే నేను రాజకీయాల నుండి తప్పుకుంట అని నిన్న పత్రికా విలేఖరుల సమావేశంలో నేను విసిరిన సవాలుకు ఎందుకు స్వీకరించలేదు ఇంతవరకు స్పందించలేదు అంటేనే అర్థమవుతుందని అన్నారు.డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్, సమద్, మాడిశెట్టి రాజ్ కుమార్, జి. శివ ప్రసాద్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నీళ్లు నిధులు నియమకాలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

**- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లేగా రామ్మోహన్‌రావు**



**పాలకుర్తి, అక్టోబర్ 28, మనం న్యూస్:** తెలంగాణ ప్రజలను టిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు నిధులు నియామకాల తో మోసం చేసిందని శనివారం బిజెపి పాలకుర్తి అభ్యర్థి లేక రామ్మోహన్ రావు అన్నారు. మండల కేంద్రంలోని భాజపా మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ నిధులతో గ్రామాలలో అభివృద్ధి చేస్తూ మేము చేస్తున్నామని గొప్పలు చెప్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉంటుందని, ప్రధానమంత్రి మోడీ తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని తెలంగాణ ప్రజలకు మోసపూరిత మాటలు చెబుతున్నారని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గం లో కేంద్ర ప్రభుత్వా నిధులతో అభివృద్ధి చేసినపనులలో ఎర్రబెల్లి దయాకర్ రావు కమిషన్లు తీసుకున్నారని సాక్షాదారాలతో నిరూపిస్తానని సవాల్ విసిరారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, టౌన్ అధ్యక్షులు దుంపల సంపత్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు కలిసి పని చేస్తే...

**మొదటి పేజీ తరువాయి....**

నిండు కుండలా అయ్యింది అధిష్టానం కు కట్టుబడి, నా వంతుగా గెలిపిస్తా నియోజకవర్గంలో ఎక్కడ అవసరమున్నా అక్కడికి వచ్చి ప్రచారం చేస్తా2004 లో గుండె విజయరామ రావు ను గెలిపించాను ఉప ముఖ్యమంత్రి పోయినా కూడా పసునూరి.దయాకర్ ను గెలిపించాను నా ఒంట్లో ఊపిరి ఉన్నంత వరకు నియోజకవర్గం కు కేటాయిస్తాను.రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ఘన్పూర్ ప్రజలను ఎప్పుడూ మర్చిపోను.కడియంనాకు బి ఫామ్ ఇచ్చి, ఆశీర్వదించి సీఎం పంపించారు నా రాజకీయ జీవితం నియోజకవర్గం కు కేటాయించాను.గ్రామ గ్రామాన అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నాము దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు పర్చుకున్నాము.కాంగ్రెస్ ను గ్రామాలలో నిలాదీయాలి కేసీర్ బ్రహ్మాండమైన మేనిఫెస్టో ను విడుదల చేశారు కేసీర్ నాయకత్వాన్ని కాపాడుకోని మద్దతు తెలుపాలి.నాకు భేషజాలు లేవు రాజయ్య సహాయంతో గెలుస్తాను రాజయ్య ఏమి మనసులో పెట్టుకోకు అని కోరుతున్నా.. భవిష్యత్ లో మంచి పదవి వస్తుందని ఆశిస్తున్నాను మనిద్దరం జోదేద్దుల లాగా పని చేద్దాము నేను అవినీతి చేయను, భూ కబ్జాలు చేయను, పోలీస్ స్టేషన్ లలో కేసులు పెట్టియ్యను నియోజకవర్గం లో 6 వేల ఇండ్లు మంజూరు చేయిస్తా 2100 దళిత బంధు యూనిట్లు వస్తాయి నేను, రాజయ్య, పల్లా రాజేశ్వర్ రెడ్డి తో కలిసి దళిత బంధు, ఇండ్లు మంజూరు గురించి చర్చిస్తాను..సిద్ధిపేట తర్వాత నాకు ఇష్టమైన కార్యకర్తలు ఘనపూర్ లో ఉంటారు పార్టీ కి కంచుకోట ఘనపూర్ రాజన్న ఇంట్లో చర్చించాను, రాజన్న తో ఉన్న కార్యకర్తలకు తగిన 50 లక్షల తో పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అన్నది ఒక ఎంపీ, తీసుకున్నది ఒక ఎంపీ 50 కోట్లు ఎవరికిచ్చారో చెప్పాలి 5 కోట్లు, 50 ఎకరాల భూమికి కాంగ్రెస్ పార్టీ టికెట్ అమ్ముకున్నారు రిజెక్టెడ్ కాండిడేట్ లతో కాంగ్రెస్ పార్టీ టికెట్ లు ఇచ్చారుమీ ఊర్ల ఓడిపోయినోళ్లు మా మీద పోటీ చేస్తారటమన మేనిఫెస్టో చాలా అద్భుతం గా ఉన్నదిమోసానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీకాంగ్రెస్ ప్రభుత్వం లోకి వస్తే పగటి పూట కరెంట్ ఇస్తామన్నారు, గిరిజన తండాలను మోసం చేశారుమన కేసీర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చాడుకేసీర్ కిట్లు, సాగు నీరు, రైతు బంధు, కల్యాణ లక్ష్మి లాంటి పథకాలు ఇచ్చాముపెన్షన్ ను 5 వేలకు పెంచాము10 వేలు ఉన్న రైతు బంధు ను 16 వేలు చేశాము400 కే గ్యాస్ సిలిండర్ ను ఇస్తాముసౌభాగ్య లక్ష్మి ద్వారా ప్రతీ ఇంట్లో మహిళలు కు 2 వేలు ఇస్తాముతెల్ల రేషన్ కార్డు వారికి సన్న బియ్యం ఇస్తాము ఇవన్నీ కావాలంటే కేసీర్ గారిని 3 వ సారి సీఎం చేయాలి రాజన్న, శ్రీహరన్న ఆధ్వర్యంలో గెలిపించాలి రాజన్న కు రాష్ట్ర బంధు సమితి అధ్యక్షులు గా ఎన్నికయ్యారు, భవిష్యత్ లో మంచి పదవి ఇస్తామన్నారు.

# ఎన్నికల అధికారులు సమన్వయంతో పని చేయాలి

**-సిపి అంబర్ కిషోర్ ఝా**
**-హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లతో కలసి ఎన్నికల జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీలో సమీక్ష**




**వరంగల్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** జిల్లాలలో శాసనసభ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి నియమించిన బృందాలన్నీ సమన్వయంతో విధులు నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. శనివారం సాయంత్రం హనుమకొండ లోని ఐడిఓసి సమావేశ మందిరంలో జరిగిన ఎన్నికల జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీలో ఆయన హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సిక్త పట్నాయక్, పి ప్రావీణ్య లతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రధానమైన టీమ్ లో మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వ్యయ నిర్వహణ కమిటీల పాత్ర ప్రధానమైనవని తెలిపారు. ఈ రెండు కమిటీలు సమన్వయంతో పని చేస్తే ఎలాంటి ఒత్తిడులు లేకుండా మిగతా ఎన్నికల ప్రక్రియ సజావుగా చేయవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, సీ-విజిల్ యాప్, సువిధ, ఏఎంసీ, వ్యయ నిర్వహణ కమిటీ, ఎంసీఎంసీ కమిటీల పనితీరును తెలు సుకుంటూ దిశా నిర్దేశం చేశారు. సమస్యాత్మక, క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల, గుర్తింపు వెంటనే పూర్తి చేయాలన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిలా గ్రీవెన్స్ కమిటీ ద్వారా ఇప్పటివరకు నగదు కు సంబంధించి 29 మంది రూ 55 లక్షల 44 వేల 444 లు స్వాధీనం చేసుకొని, సరైన ఆధారాలు సమర్పించగా వారికి నగదు తిరిగి అప్పగించడం జరిగిందన్నారు. ఎన్నికలకు సంబంధించిన సీఈఓ కు ప్రతిరోజు ఖచ్చితత్వం తో కూడిన నివేదికలు పంపాలని అన్నారు. వచ్చే వారంలో రాష్ట్రస్థాయి ఎన్నికల అధికారులు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు సమగ్ర నివేదికతో సిద్ధంగా ఉండాల న్నారు. రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన షేక్ రిజవాన్ బాషా

**- పిఓ, ఏపిఓ లకు ఈవిఎంల నిర్వహణ పై శిక్షణ తరగతులు**



**జిడబ్ల్యూఎంసీ, అక్టోబర్ 28, మనం న్యూస్ :** వరంగల్ (తూర్పు) 106-నియోజక వర్గానికి సంబందించిన ప్రిసైడింగ్ (పిఓ లు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారు (ఏపిఓ ) లకు ఈ నెల 31 (మంగళవారం) నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం) ల ద్వారా ఓటు వేసే విధానం, నిర్వహణ తీరు పై శిక్షణ ఇవ్వనున్న నేపద్యంలో ఎల్బి కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి/బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా శనివారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఆర్ఓ మాట్లాడుతూ శిక్షణకు తగిన ఏర్పాట్లు చేయాలని, తొలి విడతలో భాగంగా ఈ నెల 31 నవంబర్ 1,2 తేదీల్లో పిఓ లు, ఏపిఓ లకు మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈవిఎం లను వినియోగించే విధానం, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ల నిర్వహణ తీరు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనీలు శిక్షణ అందజేస్తారని, శిక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని, ఇట్టి అవకాశాన్ని పిఓ లు, ఏపిఓ లు సద్వినియోగం చేసుకొని అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఆర్ఓ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్ నాగేశ్వర్ రావు, మాస్టర్ ట్రైనీ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### క్యాంపస్ అంబాసిడర్లు

# ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలి




**వరంగల్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** క్యాంపస్ అంబాసిడర్లు ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో క్యాంపస్ అంబాసిడర్ గా గుర్తించిన విద్యార్థిని, విద్యార్థుల తో జరిగిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని సమర్ధవంతంగా చైతన్యం కల్పించుటకు పలు సూచనలు చేశారు. కాలేజీలో బృందాలుగా ఏర్పడి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్ అవగాహనతో పాటు 18 సంవత్సరాలు పూర్తి అయిన యువతి యువకులు ఇప్పటి వరకు ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేయనట్లైతే నామినేషన్ తేది లోపు యాప్ లో ఫామ్ 6 ద్వారా నమోదు చేసుకునేలా అవగాహన కల్పిం చాలని అన్నారు. వారం రోజుల్లో మీ మీ కాలేజీ పరిసర ప్రాంతాల్లో విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు ఎక్కువగా సంచ రించు ప్రాంతాలైన బస్ స్టేషన్, రైల్వే స్టేషన్, మార్కెట్ పరిసరాల్లో ఫ్లాష్ మాబ్ ల ద్వారా ఓటర్లలో అవగాహన కల్పించి ఓటరు శాతాన్ని పెచే విధంగా ప్రజల్లో చైతన్యం కల్పించాలని అన్నారు. గత ఎన్నికల్లో నర్సంపేట, వర్ధన్నపేట నియోజక వర్గాలలో ఓట్లు పోల్ శాతం 91 కాగా, వరంగల్ తూర్పు నియోజక వర్గం పరిధిలో 72 శాతం ఓట్లు పోలింగ్ జరిగిందని అన్నారు. గత ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గుటకు అర్బన్ యూత్ కారణమని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఇలాటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రజలు, యువకుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఓటింగ్ రోజున ప్రభుత్వం సెలవు ప్రకటించడం వలన కొంత మంది స్వప్రయోజనాల కోసం ఓటు ను నిర్లక్ష్యము చేయుటకు ఆస్కారం ఉన్నందున, ఓటు యొక్క ప్రాముఖ్యతను తె లిసేలా జిల్లాలోని ప్రతి డిగ్రీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు ప్రజలకు, యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. భారత రాజ్యాంగంలో పొందు పరచిన ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియ జేసి ఎథికల్ ఓటింగ్ జరిగేలా మీ వంతు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ మేరకు మోడల్ పోలింగ్ స్టేషన్, యూత్ మేనేజ్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసామని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో పిడబ్ల్యూడి, సీనియర్ సిటిజన్స్ సునాయసంగా ఓటు హక్కు వినియోగించుటకు సౌకర్యాలు కల్పించామని, వారికి పోలింగ్ రోజున సహాయార్థం కళాశాలల్లోని 18 సంవత్సరాల లోపు ఉత్సాహవంతులైన విద్యార్థుల పేర్లు నమోదు చేసినట్లయితే కాలేజీ యాజమాన్యం తో మాట్లాడి వారి సహాయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మొబైల్ ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి సి -విజిల్ యాప్ ఇన్ స్టాల్ చేసుకోని, ఓటరును ప్రలోభాలకు గురి చేసే ఎలాంటి చర్యలైనా సి- విజిల్ యాప్ ద్వారా మీ పేర్లు బహిర్గతం అవకుండా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ ఆఫీసర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహమూర్తి, పశు సంవర్ధక శాఖ జెడి డాక్టర్ బాలకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రావు, జిల్లా లోని జయముఖి డిగ్రీ కాలేజీ నర్సంపేట, సిద్దార్థ డిగ్రీ కాలేజీ వివిధ డిగ్రీ కాలేజీల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పులో బీజేపీకి భారీ షాక్

**- బీజేపీ వరంగల్ జిల్లా యువ మోర్చా ఉపకోశాధికారి, వరంగల్ తూర్పు యువ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ బిఆర్ఎస్ లో చేరిక**

**- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నన్నపునేని**



**వరంగల్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపీ కి భారీ షాక్ తగిలింది. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మాజీ కార్పొరేటర్ యెలుగం లిలావతి సత్యనారాయణ, యూత్ నాయకులు బాషకార్ల హరికృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ వరంగల్ జిల్లా యువ మోర్చా ఉపకోశాధికారి, వరంగల్ తూర్పు యువ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ జమరపు హనుమాన్ శనివారం శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఎమ్మెల్యే నరేందర్ హనుమాన్ కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన తాను చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నేడు బిఆర్ఎస్ పార్టీలో చేరిన హనుమాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో చేరిన వారందరినీ కడుపులో పెట్టుకొని కాపాడుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. బీజేపీ పని అయిపోయిందని బీజేపీ నాయకత్వాన్ని వారి నాయకులే నమ్మే పరిస్థితి లేదని ఆ పార్టీలో ఉంటే ఎదుగుదల ఉండదని అందుకే రోజు రోజుకు మూకుమ్మడిగా బిఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు. కేసీఆర్ నాయకత్వాన కేటీఆర్ మార్గనిర్దేశంలో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు ఉంచామన్నారు. 24 అంతస్తుల హాస్పిటల్, 7 గురుకులాలు, నూతన బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, కలెక్టరేట్ ఇలా అభివృద్ధి చేసుకుంటూ సాగుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. బీజేపీ కాంగ్రెస్ పరిస్థితి ఏంటి అనేది ఈ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసని వారిని తిరస్కరించడానికీ ప్రజలు కంకనబద్ధులై ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు. గతపాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోని ఓరుగల్లు తాను మేయర్ ఎమ్మెల్యే అయ్యాక 4 వేల కోట్లతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరిన హనుమాన్ మాట్లాడుతూ బీజేపీ తెలంగాణ పట్ల అవలంభిస్తున్న తీరు వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకత్వం నచ్చక నేడు బిఆర్ఎస్ లో చేరడం జరిగిందని వరంగల్ తూర్పులో గులాబీ జెండా ఎగరేయ్యడానికి కంకణబద్ధులై పని చేస్థామని రాబోవు ఎన్నికల్లో నరేందర్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.

# ఎన్నికల సంఘం నియమావళి మీడియా పాటించాలి

**మీడియా ప్రతినిధులకు శిక్షణ శిబిరం**




**వరంగల్, అక్టోబర్ 27, మనం న్యూస్ :** 2023 జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య ఆదేశాల మేరకు శుక్రవారండిఆర్డిఓ సమావేశం హాలులో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఎన్నికల సంఘం నియామావళికి లోబడి ఎంపీసీ, ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ), సోషల్ మీడియా తదితర అంశాలపై శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సు లో అసంబ్లీ ఎన్నికలలో ఎంపీసీ, ఎంసీఎంసీ, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా అంశాలపై మాస్టర్ ట్రైనర్ కృష్ణ రెడ్డి, కే శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఛైర్ పర్సన్ గా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎమ్‌సిఎమ్‌సి కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు ప్రి సర్టిఫికేషన్ అయిన తదుపరి మాత్రమే ప్రచురణ, పోస్ట్, ప్రసారం చేయాలని, కేబుల్ చాన్నేళ్లలో, సోషల్ మీడియా లో ప్రసారమయ్యే, పోస్టు చేయబడే అన్ని వార్తలు కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ లో 24×7 ఎంసీఎంసీ పర్యవేక్షిస్తుంది. సోషల్ మీడియాగా పిలువబడే ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, యుట్యూబ్ ల ద్వారా ప్రచారమయ్యే వార్తలను సోషల్ మీడియా పర్యవేక్షణ బృందం నిత్యం పరిశీలిస్తూ ఎంసిసి నిబంధనలు అత్రిక్రమించినచో సంబంధిత వ్యక్తులు, మీడియా పై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలింగ్ కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజు ఏదేని అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వాల్సి ఉంటే ఖచ్చితంగా మీడియా సర్టిఫికేషన్ పొందిన తదుపరి ప్రచురించాలి. అనంతరం ఎంసీఎంసి, సోషల్ మీడియాపై మీడియా ప్రతినిధుల సందేహాలను మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా మీడియా నోడల్ అధికారి ఆయుబ్ అలీ, జిల్లా యంసిసి నోడల్ అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి సంజీవ రావు, ఎంసీఎంసీ నోడల్ అధికారి, జిడబ్ల్యూఎంసీ ఉప కమిషనర్ కృష్ణా రెడ్డి, ఎంసీఎంసి సభ్యులు మెండు రవీందర్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో 256వ రోజు అన్నదానం



**వరంగల్ టౌన్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన కల్లూరి వెంకట రామ కార్తీక్ పుట్టినరోజు సందర్భంగా వారి భార్య కల్లూరి శశాంక తల్లిదండ్రులు కల్లూరి సత్యకుమారి - వెంకట సత్యనారాయణ (ప్రభుత్వ ఉపాధ్యాయులు) సహకారంతో హనుమకొండ, ములుగు రోడ్ లో గల స్వయంకృషి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు 256 వ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, కల్లూరి వెంకటరామ కార్తీక్, కల్లూరి శశాంక, కల్లూరి సత్యకుమారి, కల్లూరి వెంకట సత్యనారాయణ, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్‌కుమార్, మునిగాల రాంప్రసాద్, జ్యోతి, భావన, సృజన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), ఊరటి రవికుమార్, యాద రవికుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ నాయకుల వైఖరి



**వర్ధన్నపేట, అక్టోబర్ 28, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద రాజన్న ఆలయంలోకి నిబంధనలు పాటించకుండా గర్భ గుడిలోకి చోచుకెళ్ళిన కాంగ్రెస్ నాయకులు షర్ట్ విప్పకుండానే శివ లింగానికి పూజలు, అభిషేకాలు దేవాలయంలో జై కాంగ్రెస్ నినాదాలు చెసినారు.

## మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా ఆక రాధాకృష్ణ



**ములుగు, అక్టోబర్ 28, మనం న్యూస్ :** మంగపేట మండల చెరుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మంగపేట మాజీ జడ్పిటిసి ఆక రాధాకృష్ణ ని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ శనివారం నియమించారు.

## బోయ వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి



**వరంగల్ టౌన్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 64 వ డివిజన్ పరిధిలోని మడికొండ లో బోయ కులస్థుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోయ వాల్మీకి జయంతి వేడుకల్లో బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి తరలివెల్లిన బిఆర్ఎస్ శ్రేణులు

**రఘునాథపల్లి, అక్టోబర్ 28, మనం న్యూస్:** స్టేషన్ఘన్పూర్ లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సమావేశ కార్యక్రమానికి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు, ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హరీష్ రావు వస్తున్నాఅనడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండల కేంద్రంలోని స్థానిక జెడ్పిటిసి కార్యాలయం, బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేసి భారీ వాహనాలలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రైతు బంధు సమితి జిల్లా సభ్యులు మారుజోడు రాంబాబు, జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ లు మాట్లాడుతూ మండలం నుండి సుమారు రెండు వేల మంది బిఆర్ఎస్ కార్యకర్తలను సమావేశానికి తరలించినట్టు తెలిపారు. ఎండి బాష్మియా, మల్కాపురం లక్ష్మయ్య, చెంచు రమేష్, మాల్యానాయక్, లోనే శ్రవణ్, దుబ్బాక హరీష్ గౌడ్, మర్కాల మహేందర్ రెడ్డి, మల్కాపురం అన్వేష్ గౌడ్, శతరాశి నరేష్, లెనిన్, బల్లాకారి ప్రశాంత్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతిచెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే చల్లా



**పరకాల, అక్టోబర్ 28, మనం న్యూస్ :** పరకాల మండలం నాగారం గ్రామంలో పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇటీవలే గ్రామంలో వివిధ కారణాలతో మృతి చెందిన మాడ సౌమ్యశ్రీ, బండారి రాజమ్మ, కానుగుల సరోజన కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వివేకానంద జ్ఞాపిక ను విద్యార్థులకు అందజేసిన ఉపాధ్యాయ పొదుపు సంఘం నర్మెట



**నర్మెట, అక్టోబర్ 28, మనం న్యూస్ :** వివేకానంద ఉపాధ్యాయ పొదుపు సంఘం నర్మెటవారి ఆధ్వర్యంలో గత సంవత్సరం మండలంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహంగా 1,116 తో పాటు వివేకానంద జ్ఞాపకం విద్యార్థులకు శనివారం స్థానిక జెడ్పీసర్ పాఠశాల విద్యార్థులకు సంఘం అధ్యక్షులు బత్తుల నరేందర్ కార్యదర్శి షాడ రవి అందజేశారు. ప్రతి సంవత్సరం వివేకానంద ఉపాధ్యాయ పొదుపు సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలను అందజేయడం జరుగుతుంది వివేకానంద బోధనలను విద్యార్థులకు తెలియజేసి వారి ప్రతిభను ప్రోత్సహించుటకు వారికి ప్రేరణ కలిగించుటకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అంకం రాజు, కిరణ్, భానోత్ హరిలాల్, పెద్దన్న మంజుల, ఉపాధ్యాయ బృందం జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులు కాసర్ల వరుణ్, చరణ్, అఖిల, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం విక్రయించాలి..

**-ఏపిఎం మాదారపు రవి..**



**నర్మెట్ట, అక్టోబర్ 28, మనం న్యూస్:** మండలంలోని బొమ్మకూర్, అమ్మాపూర్ గ్రామాలలో జై సంతోషిమాత శ్రీ సంతోషిమాత గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఏపిఎం మాదారపు రవి ప్రారంభించి మాట్లాడారు. ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యమును రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ బత్తిని యాదగిరి, సీసీలు, కవిత కుమార్, వివోఏ లు, బాలచందర్, స్వర్ణలత, గ్రామ సంఘాల సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోవాలి





**- అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్..**

**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 28, మనం ప్రతినిధి :** భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు అంగన్వాడి టీచర్లు, మెప్మా, మున్సిపల్ సిబ్బందితో ఓటు హక్కు వినియోగంపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా ముఖ్య అతిథిగా హాజరై ఓటర్ ప్రతిజ్ఞ చేయించి, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్క పౌరుడు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఇతర దేశాలతో పోల్చితే భారతదేశం లో ఓటు హక్కుకు అత్యధిక ప్రాధాన్యత ఉన్నదని అన్ని వర్గాల ప్రజలకు సమానహక్కుతో ఓటు హక్కు ఉందని, ప్రపంచంలో 200 దేశాలు ఉంటే అందులో కొన్ని దేశాలలో మహిళలకు ఓటు హక్కు కల్పించలేదన్నారు. కానీ భారత దేశం లో1947 నుండి మొదట 21 సంవత్సారాలు కలిగిన తదుపరి 18 సం. నిండిన ప్రతీ ఒక్కరికీ ఆడ, మగ, తర్డ్ జెండర్, చదువు కున్నవారు, చదువు లేని వారు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించిన ఒకే ఒక్క దేశం భారతదేశం అన్నారు. ప్రస్తుతం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవవచ్చునని తెలంగాణ రాష్ట్రంలో రాబోయే 8 నెలల్లో 4 సార్లు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం వస్తుందనీ ఓటు వేయడాన్ని ఒక బాధ్యతగా, గర్వంగా ఫీలు అవ్వాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాలు మీ ఇంటికి కేవలం 2 కిలోమీటర్ల దూరంలోనే ఉంటాయని, వికలాంగులు, వృద్ధులు ఉంటే ఓటు వేసేందుకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందనీ గత ఎన్నికలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 82 శాతం పోలింగ్ నమోదయిందని, నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు శనివారం ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, అంగన్వాడి టీచర్లు, అయాలు పాల్గొన్నారు.

# అలా వెళ్లారు... ఇలా వచ్చేసారు...!!





**-కాంగ్రెస్ లో చేరారు.. మళ్లీ టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు...!!**

**-ఖంగుతిన్న బాలసాని వర్గం నాయకులు..**

**-రెండు రోజుల్లోనే తిరిగి సొంత గూటికి టిఆర్ఎస్ నాయకులు**

**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 28, మనం న్యూస్:** మండలంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారిపోతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కప్ప దాటు రాజకీయాలు ఊపందుకున్నాయి. వెంకటాపురం మండలంలో ప్రధానంగా అధికార టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పార్టీ చేరికల వ్యవహారం నవ్వు పుట్టిస్తుంది. వెంకటాపురం ప్రాంతానికి చెందిన ఖమ్మం జిల్లా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఇటీవల టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన ప్రధానంగా ఖమ్మం చుట్టుపక్కల ప్రాంతాల్లో తన ప్రభావాన్ని కలిగి ఉండేవారు. వెంకటాపురం ప్రాంతం ఆయనకు సొంత ఊరు కావడంతో ఆయన ప్రభావం ఈ ప్రాంతంలోనూ కొంత ఉంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మూడు రోజుల క్రితం మొట్టమొదటిసారిగా వెంకటాపురం వచ్చిన బాలసాని లక్ష్మీనారాయణ తన అనుచర వర్గం నాయకులు కార్యకర్తలను కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని ఆరు పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు, ఒక ఎంపీటీసీ, ఒక సొసైటీ సభ్యుడు, మరి కొందరు కార్యకర్తలు బాలసాని సమక్షంలోనే టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆయనే స్వయంగా ఆహ్వానించారు. ఇది జరిగిన రెండు రోజుల వ్యవధిలోనే కాంగ్రెస్ లో చేరిన ఆరుగురు సర్పంచుల్లో ముగ్గురు సర్పంచులు తిరిగి శనివారం టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వెంకటాపురం ప్రాంతానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు గూడపాటి శ్రీనివాసరావు, గంప రాంబాబు, దర్రా దామోదర్ రావు ల నేతృత్వంలో భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్ల వెంకటరావు సమక్షంలో తిరిగి టిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. మండలంలోని మర్రవానిగూడెం సర్పంచ్ మడకం సారయ్య, బెస్త గూడెం సర్పంచ్ చిడెం లాలి బాబు, రాసపల్లి సర్పంచ్ స్వర్లం సమ్మయ్యలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన పలువురు కార్యకర్తలు టిఆర్ఎస్ లో చేరారు.

భద్రాద్రిని అభివృద్ధి చేసుకుందాం...

రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించుకోవడం ద్వారా భద్రాద్రిని మరింత అభివృద్ధి చేసుకుందామని భద్రాచలం టిఆర్ఎస్ అభ్యర్థి తెల్ల వెంకటరావు పిలుపునిచ్చారు. పార్టీలో చేరకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని వీడి తిరిగి సొంత పార్టీలో చేరిన సర్పంచులు, నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి టిఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి అన్నారు. ఏం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంతో పాటు భద్రాచలాన్ని అభివృద్ధి పరచడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వెంకటరావు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, గూడపాటి శ్రీనివాసరావు, గంప రాంబాబు, దర్ర దామోదర్ పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ లో నేడు వరంగల్ జిల్లా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్-2023 ప్రారంభం

వరంగల్, అక్టోబర్ 28, మనం న్యూస్ : కిట్స్ వరంగల్ లో నేడు వరంగల్ జిల్లా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్-2023 ఆటల పోటీలను ను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నేడు ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డబ్ల్యుడిటి టిటి అధ్యక్షులు అకారపు హరీష్ అధ్యక్షత వహిస్తారు. నేడు వరంగల్ జిల్లా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్-2023 ని అక్టోబర్ 29-30, 2023 తేదీలలో ఇండోర్ స్టేడియం, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్ వరంగల్-కిట్స్ డబ్ల్యు)లో విద్యార్థుల యువత లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం కోసం నిర్వహిస్తున్నామని అని డబ్ల్యు డిటిటిఏ అధ్యక్షులు ఆకారపు హరిష్ తెలిపారు. ఈ ఆటల పోటీలను వరంగల్ డిస్ట్రిక్ట్




టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ (డబ్ల్యుడిటిటిఏ) వారి ఆధ్వర్యంలో జరుగుతాయి. ఈ టోర్నమెంట్‌లో అండర్-11, అండర్-13, అండర్-15, అండర్-17, అండర్ 19 బాల బాలికలకు, పురుషుల, మహిళలకు టేబుల్ టెన్నిస్ పోటీలు క్రీడాకారులకు సింగిల్స్, డబుల్స్ పోటీలు నిర్వహిస్తారు. అని తెలిపారు. పై కేటగిరీల కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొని టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని అధ్యక్షులు ఆకాంక్షించారు. ఇతర సమాచారం కోసం డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి (97052 93709), టి సురేష్ (98480 56026), శ్రీ జై సింగ్ అజ్మీరా (99086 29146) లను సంప్రదించాలన్నారు. అతిథులుగా హనుమకొండ జిల్లా యువజన, క్రీడల అధికారి జి. అశోక్ కుమార్, కిట్స్ వరంగల్ పరిపాలనా అధికారి ప్రొఫెసర్ పింగిలి రమేష్ రెడ్డి, డబ్ల్యుడిటిటిఏ ప్రధాన కార్యదర్శి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి (97052 93709), ఉపాధ్యక్షుడు, నిట్ వరంగల్ ప్రొఫెసర్ దయానిధి, కోశాధికారి, టి సురేష్ (98480 56026), కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, జై సింగ్ (99086 29146), ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఫ్యాకల్టీ మహేష్, వెంకటస్వామి, నాగరాజు, హెడ్స్, డీన్లు, అధ్యాపకులు, సిబ్బంది, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు..

## ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



చెన్నారావుపేట, అక్టోబర్ 28, మనం న్యూస్ : చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామానికి చెందిన 11 కుటుంబాలు బిఆర్ఎస్, బిజెపి పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి సమక్షంలో గ్రామ కాంగ్రెస్, మండల ప్రధాన కార్యదర్శి బొంత సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన సందర్భంగా వారికి దొంతి మాధవ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బొంత కుమారస్వామి, సూర కుమారస్వామి, తిరుపతి, బొంత అనిల్, బొంత రాజు, పాపారావు, జిడ్డి రమేష్ ప్రశాంత్, చింతల సతీష్, బన్ను శ్రీకాంత్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై

# అధికారులు అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ములుగు, అక్టోబర్ 28, మనం న్యూస్ : జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్లు డి వేణుగోపాల్, డిఎస్ వెంకన్న లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, పోలింగ్ అధికారులకు



ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వివి ప్యాట్లు ప్రజలకు మరింత భరోసా కలిగించేందుకు భారత ఎన్నికల కమిషన్ 2017 నుంచి వాడకలోకి తీసుకుని వచ్చిందని, ఈవిఎం యంత్రాలకు వివి ప్యాట్ల కనెక్షన్ పకడ్బందీగా చేయాలని, పోలింగ్ కేంద్రంలో ఈవీ ఎంత్రాలను పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనలపై అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమని, ముఖ్యమైన నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉంటే నమ్మకంతో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చని కలెక్టర్ అన్నారు. మొదటి రోజు 450 మంది హాజరు కావాల్సి ఉండగా, 426 మంది హాజరు అయ్యారని మొదటి రోజు హాజరు కానీ 24 మంది రెండో రోజు సోమవారం శిక్షణా కార్యక్రమాల్లో తప్పక పాల్గొనాలని లేనియెడల చర్యలు తీసుకోబడునని కలెక్టర్ సూచించారు. రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ అంకిత్ మాట్లాడుతూ, ప్రణాళికబద్ధంగా ఎన్నికలు నిర్వహించుట కోసం ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించుకొని వాటికి అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో వంద మీటర్ల పరిధిలో రెండు రోజుల వరకు ప్రిసైడింగ్ అధికారికి జ్యుడీషియల్ హక్కులు ఉంటాయని, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, వాటిపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు విజయ భాస్కర్, సలీం, రవీందర్, రమాదేవి, జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగించిన మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 28, మనం న్యూస్ : శనివారం స్టేషన్ ఘనపూర్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మన ప్రియతమ నేత స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రసంగించారు.

# రక్తదానం చేసి ముగ్గురి ప్రాణాలు కాపాడుదాం

వరంగల్, అక్టోబర్ 28, మనం న్యూస్ : రక్తదానం చేసి మరో ముగ్గురి ప్రాణాలు కాపాడగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ప్రారంభించారు. ఆర్మూడ్ రిజర్వ్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో ఎంజిఎం రక్తనిధి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరానికి ఆర్మూడ్ రిజర్వ్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా కలుసుకోని అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలని సూచించారు. క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్, అదనపు డిసిపి లు సంజీవ్, సురేష్ కుమార్, రాఘ్యానాయక్, ఎటి రామకృష్ణ స్వామి, ఏసిపి లు నాగయ్య, అనంతయ్య, సురేందర్, జితేందర్ రెడ్డి, భోజరాజు, కృష్ణ, పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలతో పాటు సొంతంగా సేవలు అందిస్తా





## - బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా మధు

**కాటారం, అక్టోబర్ 28, మనం న్యూస్ :** కాటారం మండల బీఆర్ఎస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా జెడ్పి ఛైర్మెన్, బిఆర్ఎస్ మంథిని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టమధు మాట్లాడుతూ 60 ఏండ్ల ఎన్నికలు వస్తున్నాయని కాంగ్రెస్ కండువాలు కప్పుకునేటోళ్లను, ఇప్పటికే ఏండ్లకు ఏండ్లు కాంగ్రెస్ జెండా మోస్తూ ఊర్లలో కాంగ్రెస్ కోసం పనిచేసే నాయకులు కార్యకర్తలను చూస్తుంటే ఇంత అమాయకులు ఇంకా దేశంలో ఉంటరా అనిపిస్తుందని ఆయన అన్నారు. ఆనాడు 2018 ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి అమాయకంగా ఉంటూ ప్రజలను నమ్మించి మోసం చేసి మనల్ని దొంగదెబ్బ తీసిన విషయాన్ని మర్చిపోవద్దని, కాంగ్రెస్ అభ్యర్థి ఏ విధంగా మోసం చేస్తాడో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యేగా తాను గెలిచిన తర్వాత అనేక సేవలు చేస్తే ఆ సేవలను కన్పించకుండా చేసి తాను కోట్లు కూడబెట్టాననే అబద్దాన్ని ప్రజలు నమ్మే విదంగా చేశాడని ఆయన గుర్తు చేశారు. అబద్దాలను నమ్మిన ప్రజలు తనను దూరం చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాటలు నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి ఏం చేయలేదని, ఐదేండ్లు మా ప్రభుత్వం లేదంటూ దాటవేశాడే తప్ప అభివృద్ధి పనులు కానీ పైసా సాయం కానీ చేశాడా అని ఆయన ప్రశ్నించాడు. ఐదేండ్లు ఏ పని చేయకుండా మా ప్రభుత్వం లేదని చెప్పి మళ్లీ ఓట్ల కోసం ఊర్లకు వస్తున్నాడని అన్నాడు. ఏ పని చేయకుండా ఐదేండ్లు వృధా చేసిన ఎమ్మెల్యేకు మద్దతుగా తిరిగే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. బారత రాజ్యాంగాన్ని రచించి రిజర్వేషన్‌లు అందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను బీసీలకు దూరంచేసిన ఘనత కాంగ్రెస్‌దేనని, ఆనాడు పేద వర్గాలకు ఓటు హక్కు అవసరం లేదని బ్రాహ్మణీయ కాంగ్రెస్ పాలకులు అంటే వాళ్లను ఎదిరించి మనకు ఓటు హక్కు కల్పించారని ఆయన వివరించారు. ఇంత పెద్ద సమాజం, ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న మనం కేవలం మూడు ఓట్లు ఉన్న ఆ కుటుంబానికే అధికారం అప్పగించడాన్ని ఏమనుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికలు వస్తున్నాయని ప్రజలను మరోసారి మభ్యపెట్టాలని అన్నాదమ్ముళ్లు ఊర్లలో తిరుగుతున్నారని, కోట్లు పెట్టి లీడర్లను కొనుగోలు చేస్తూ నిక్కాస్సైన నాయకులపై అబండాలు వేస్తూ అమ్ముడు పోతున్నారని అవమానపరుస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇక్కడి ప్రజలకు ఏం చేసిండ్లో మళ్లీ ఏం చేస్తరో చెప్తలేరని, కేవలం గ్యారెంటీ వారెంటీ పథకాలతో మాత్రమే ముందుకు వస్తున్నారని అన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఇప్పటికే అనేక పథకాలు అమలు చేశామని, మరిన్ని గొప్ప పథకాలకు రూపకల్పన చేసినట్లు ఆయన వివరించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో బారి చేరికలు జరిగాయి.

### హన్మకొండ పోలీస్ కమిషనరేట్‌లో

# రక్తదానం చేసిన కిట్స్ డబ్ల్యు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు





**వరంగల్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** కిట్స్ డబ్ల్యు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రక్తదానం చేయడం ద్వారా తమ సామాజిక బాధ్యతను నిరూపించుకున్నారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి తెలిపారు. కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు) విద్యార్థులు పోలీసుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదానం చేయడం ద్వారా తమ సామాజిక బాధ్యతను నిరూపించుకున్నారు. అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదాన శిబిరం హన్మకొండ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించారు. పోలీసు అమరవీరులకు నివాళుల స్ఫూర్తి గా "రక్తదాన శిబిరాన్ని" నిర్వహించినది. ఈ సందర్భంగా రాజ్యసభ ఫార్మర్ ఎంపీ, కిట్స్‌డబ్ల్యూ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు, కిట్స్ వరంగల్ యాజమాన్య సభ్యులు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, కిట్స్‌డబ్ల్యు అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) కార్యనిర్వాహక అధ్యాపక, విద్యార్థి బృందాన్ని విద్యార్థి సంఘంలో రక్తదానం చేయడం ద్వారా సామాజిక బాధ్యతను పెంపొందించడాన్ని అభినందించారు. ఈ సందర్భంగా హన్మకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి మాట్లాడుతూ కిట్స్ వరంగల్ మేనేజ్‌మెంట్, ఔత్సాహిక విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు, కిట్స్ వరంగల్ కుటుంబానికి చెందిన ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు రక్తదానం చేయడం ద్వారా పోలీసు సేవల పట్ల తమ సామాజిక బాధ్యతను నిరూపించుకున్నారని తెలిపారు. పోలీసు అమరవీరుల నిస్వార్థ సేవ ఆవశ్యకతను తెలియజేస్తుందన్నారు. టెక్నాలజీ అభివృద్ధిలోనే కాకుండా మానవుని ప్రాణాలను కాపాడే సామాజిక సేవలో కూడా కిట్స్ వరంగల్ సమాజానికి పితృదేవత అని నా అభిప్రాయమన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్, కోవిడ్, ఎయిడ్స్, పర్యావరణ, సురక్షితమైన రైడింగ్, యాంటీ ర్యాగింగ్, చట్టపరమైన అవగాహన కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్, చెట్ల పెంపకం వంటి సమాజ సేవల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వాన్ని పెంపొందించడం కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ యూనిట్ లక్ష్యంగా పెట్టుకుందని ఆయన హైలైట్ చేశారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, ఫిజిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. సిహెచ్. సతీష్ చంద్ర, సాయి రాం రెడ్డి (ఎన్ఎస్ఎస్ క్లబ్ జిఎస్), ఎన్ఎస్ఎస్ క్లబ్ విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలతో అన్నివర్గాలకు న్యాయం..

### - గండ్ర సత్యనారాయణ రావు..



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 28, మనం ప్రతినిధి:** కాంగ్రెస్ పథకాలతో అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని 19 వ వార్డ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రజా దీవెన ఇంటింటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.500 లకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, ఉచిత విద్యుత్ 200 యూనిట్లు, మహిళకు నెలకు గృహలక్ష్మి 2500 రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసాతో ప్రతిఏటా రైతులు, కౌలు రైతులకు 15 వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు బలంతుల శ్రీలత, కౌన్సిలర్ రజిత, శ్రీను, అజ్మీర తిరుపతి, బట్టు కర్ణాకర్ సారమ్మ, హరీష్, భద్రయ్య పాల్గొన్నారు.

- కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ, గోరి కొత్తపల్లి మండలాల్లోని కొత్తపల్లిగోరి, దామరంచపల్లి, తిరుమలగిరి, దమ్మన్నపేట, పొనగల్లు, దుంపిల్లపల్లి, కనిపర్తి, లింగాల, జూబ్లీనగర్ గ్రామాలకు చెందిన తాజా, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ గ్రామ కమిటీల అధ్యక్షులు, గ్రామ కమిటీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ రేగొండ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు, డిసిసి ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి, మాజీ వరంగల్ పార్లమెంటు సభ్యుడు సిరిసిల్ల రాజయ్యలు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య, మండల నాయకులు గూటోజు కిష్టయ్య, సూరం వీరేందర్, బానోతు రవీందర్, మొట్టె కిరణ్ పటేల్, బోయిని వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న తన్నీరు హరీష్ రావు



**స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసారు.

## పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన భార్య భర్తలపై సస్పెండ్

**లింగాల ఘనపురం, అక్టోబర్ 28, మనం న్యూస్ :** గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యకలపాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న సిరిపురం గ్రామానికి చెందిన ఓబీసీ మండల ఛైర్మన్ బర్ల కుమార్, కాంగ్రెస్ గ్రామ ఎంపిటిసి బర్ల మాధవి అనే భార్య భర్తలను క్రమశిక్షణ చర్యల క్రింద పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రేస్ ఎంపిటిసి బర్ల మాధవి కుమార్



**లింగాల ఘనపురం, అక్టోబర్ 28, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన భారాస పార్టీ ఆత్మీయ సమావేశంలో మండలంలోని సిరిపురం గ్రామం ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ, అభ్యర్థి కడియం శ్రీహరి కండువా కప్పి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ఎంపీపీ చిట్లా జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బస్వగానీ శ్రీనివాస్, సర్పంచ్ మర్రి లక్ష్మి భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షులు బస్వగాని మల్లేష్ తదితరులు ఉన్నారు.

## సమస్యలు వుంటే వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలకు సంబందించిన ఏదైనా సమస్యలు వుంటే పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఎన్నికల దృశ్యా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను ప్రత్యక్షంగా స్వీకరించబడటం లేదు. కావున ప్రజలు తమ ఫిర్యాదులు పోలీస్ కమిషనర్ కు చేరేందుకుగాను వరంగల్ పోలీస్ కమిషనరేట్ వాట్సాప్ నంబర్ 8712685257 కు లేదా డయల్ 100 నంబర్ కు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని, వీటి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పాటు, వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి ఫిర్యాదుదారులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోబడుతాయని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# గీత కార్మికుల హక్కుల కోసం పోరాడుతాం

**-కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్..**



**కాజీపేట, అక్టోబర్ 28, మనం న్యూస్ :** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘం జేఏసీ వైస్ చైర్మన్ ఆముదాల మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా కల్లుగీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు గౌని సాంబయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ హాజరై 5 మండలాల కమిటీలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 66 సంవత్సరాల నుండి గీత కార్మికుల సమస్యలపై ప్రభుత్వంతో పోట్లాడి అర్రాజు, మైబూజ్ సిస్టంలను రద్దు చేయించిందని, పెన్షన్ మొదలగు సంక్షేమ పథకాలు గీత కార్మికులకు చెందే విధంగా పోరాడుతున్నదని వారు తెలిపారు. ఈ సందర్భంగా పరకాల, నడికుడ, దామెర, ఆత్మకూరు, శాయంపేట మండలాల కమిటీలు వేశారు. ఈ కార్యక్రమంలో కలుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బిక్షపతి, కాజీపేట మండలం అధ్యక్షుడు మోడం రాజేందర్, కమలాపూర్ మండల అధ్యక్షుడు మార్కా అశోక్ తదితరులు పాల్గొన్నారు.పరకాల మండలం గౌరవ అధ్యక్షులు బుర్ర రాజమౌగిలి గౌడ్, అధ్యక్షులు మార్క రామన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి గునిగంటి రవిగౌడ్, ఉపాధ్యక్షులు ఐలి రమేష్ గౌడ్, చిర్ర రాజయ్య గౌడ్, మార్క నాగరాజ్ గౌడ్, కార్యదర్శి బోలిపెల్లి మల్లయ్య గౌడ్ పబ్బ సమ్మయ్య, గౌరవ సలహాదారులు బండి సదానందం, గునిగంటి చిన్న రవి, ముంజల రాజు, సోషల్ మీడియా పులి రాజు గౌడ్, నడిగూడ మండల కమిటీ అధ్యక్షులుగా నారగని రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మొట్టపోతుల శ్రీధర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మంద రామదాసు గౌడ్, తాళ్లపల్లి సతీష్ గౌడ్, పులి సతీష్ గౌడ్, కార్యదర్శిగా పబ్బ రవీందర్ గౌడ్ ఆత్మకూర్ మండల కమిటీ.

అధ్యక్షులుగా మూల కన్నయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మండల సంజీవ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా గార్ల శ్రీనివాస్, పొగాకుల రమేష్, పూజారి రవి కక్కర్ల సుధాకర్ దామెర మండల కమిటీ అధ్యక్షులుగా బోనగాని రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నారదని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ముత్యాల కర్ణాకర్ గౌడ్, ఆకుల బిక్షపతి గౌడ్, దేశని దామోదర్ గౌడ్ శాయంపేట మండల కమిటీ అధ్యక్షునిగా తడుక కుమారస్వామి గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సమావేశానికి వచ్చిన ముఖ్య అతిథులు గీతా కార్మికులు నూతన కమిటీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆయా మండలాల కార్యదర్శులు కమిటీ మెంబర్లు శక్తివంచన లేకుండా గీత కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడతామని తెలిపారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 28, మనం ప్రతినిధి:** సమాజంలో శాంతి స్థాపన కోసం, అసాంఘిక శక్తులతో జరిగిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, ఓపెన్ హౌస్, మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల స్ఫూర్తితో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతామని, అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాలపై ఉందని తెలిపారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నూతన జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్, జయశంకర్ సెంటర్, 5 ఇంక్లైన్ మీదుగా పోలీసు అమరవీరుల స్తూపం వరకు బైక్ ర్యాలీ సాగింది. ఈ బైక్ ర్యాలీ లో ఎస్పీ స్వయంగా పాల్గొని పోలీసు సిబ్బంది, యువతలో ఉత్సాహం నింపారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే పోలీస్ అధికారులు, ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సందర్శించి, విద్యార్థులతో మమేకమయ్యారు. పోలీస్ శాఖ నిర్వహించే వివిధ ఆయుధాలు, అత్యాధునిక పరికరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి, వారిలో స్ఫూర్తిని నింపారు. పోలీస్ శాఖ కేసుల చేధనలో ఉపయోగించే సాంకేతికత, కమ్యూని కేషన్, బాంబు డిస్పోజల్, బాంబ్ డిటెక్షన్, వివిధ ఆయుధాలు, వేలిముద్రల సేకరణ, ఇతర పరికరాల గురించి వివరించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటి వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ కిరణ్ ఖరే రక్తదానం చేశారు.

## ఏనుమాముల మార్కెట్ గోదాములలో ఈవీఎం లను భద్ర పరచిన స్ట్రాంగ్ రూం





**వరంగల్, అక్టోబర్ 28, మనం ప్రతినిధి :** సాధారణ అసంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఏనుమాముల మార్కెట్ గోదాములలో ఈవీఎం లను భద్ర పరచిన స్ట్రాంగ్ రూం ను శనివారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పరిశీలించారు. తద్వారా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఏనుమాముల స్ట్రాంగ్ రూమ్ నుండి ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిమిత్తం నియోజకవర్గానికి 20 చొప్పున మూడు నియోజకవర్గాలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఈ సందర్భంగా కేటాయించారు.

**కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ......**

ఏనుమాముల మార్కెట్ లో 3 అసంబ్లీ నియోజకవర్గాలకు ఏర్పాట్లు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి డివిజన్ కేంద్రాల నుంచి పోలింగ్ మెటీరియల్ స్వీకరణకు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్, పోలింగ్ బాక్స్ లు, భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూం కు సీసీ ఏర్పాట్లు, భద్రత ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ కు విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్లు కు ప్రవేశం, బారికేడింగ్, పార్కింగ్, మీడియా రూం ఇతర ఏర్పాట్లు పై చర్చించి త్వరితగతిన పూర్తి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత విధులు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలతో కలెక్టర్ సంభాషించి గట్టి నిఘా ఉంచాలని సూచించారు. వరంగల్ ఆర్డీఓ వాసు చంద్రా, ఎలక్షన్ సూపరింటెండెంట్ విశ్వ నారాయణా, తహసీల్దార్ నాగేశ్వర్ రావు, వివిధ రాజకీయ పార్ట ప్రతినిధులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

### - కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



**పాలకుర్తి, అక్టోబర్ 28, మనం న్యూస్ :** మండలం లోని అయ్యంగారిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ఉపసర్పంచ్ గోనె వెంకటలక్ష్మి దామోదర్, వార్డ్ సభ్యులు వడ్లకొండ అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కమలాకర్, మాజీ వార్డ్ సభ్యులు పొన్నాల వెంకన్న, వడ్లకొండ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు మహేందర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ముస్కు సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి షేక్ రిజవాన్ బాషా

### - పిఓ, ఏపిఓ లకు ఈవిఎంల నిర్వహణ పై శిక్షణ తరగతులు



**జిడబ్ల్యూఎంసీ, అక్టోబర్ 28, మనం న్యూస్ :** వరంగల్ (తూర్పు) 106- నియోజక వర్గానికి సంబందించిన ప్రిసైడింగ్ (పిఓ లు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారు (ఏపిఓ ) లకు ఈ నెల 31 (మంగళవారం) నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం) ల ద్వారా ఓటు వేసే విధానం, నిర్వహణ తీరు పై శిక్షణ ఇవ్వనున్న నేపద్యంలో ఎల్బి కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి/బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా శనివారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఆర్ఓ మాట్లాడుతూ శిక్షణకు తగిన ఏర్పాట్లు చేయాలని, తొలి విడతలో భాగంగా ఈ నెల 31 నవంబర్ 1,2 తేదీల్లో పిఓ లు, ఏపిఓ లకు మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈవిఎం లను వినియోగించే విధానం, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ల నిర్వహణ తీరు తదితర అంశాలపై మాస్టర్ ట్రైనీలు శిక్షణ అందజేస్తారని, శిక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని, ఇట్టి అవకాశాన్ని పిఓ లు, ఏపిఓ లు సద్వినియోగం చేసుకొని అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఆర్ఓ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్ నాగేశ్వర్ రావు, మాస్టర్ ట్రైనీ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీ చేసిన బల్దియా కమిషనర్

**వరంగల్ టౌన్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** వరంగల్ లోని నాయుడు పెట్రోల్ పంప్ చెక్ పోస్టు వద్ద జిడబ్లుఎంసీ కమిషనర్, వరంగల్ తూర్పు ఆర్ఓ షేక్ రిజ్వాన్ బాషా ఫ్లైయింగ్ స్క్వాడ్ తో కలసి తనిఖీ చేసారు.

# ప్రజల సమస్యలను పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీని ఓడించి తీరుతాం

### తూర్పులో కాషాయం జెండా ఎగురవేస్తాం

### - ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ టౌన్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆద్వర్యంలో 20 వ డివిజన్ కాశిబుగ్గ లో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ గారి తొమ్మిదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని వివరించడంతో పాటు ప్రజలకు కలిగిన మేలును వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. కేంద్రం తెలంగాణకు చేసిన సహాయంతో పాటు కేసీఆర్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టారు. గడపగడపకూ తిరుగుతూ ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు గారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేకు వరంగల్ ప్రజలను ఓట్లు అడిగే కనీస అర్హత లేదన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. చేసిన అభివృద్ధిని చూపించమని అడిగిన ప్రతీసారి సమాదానం చెప్పలేక దాడులకు దిగుతున్నారని విమర్శించారు. రౌడీయిజం, గూండాగిరితో అధికారంలోకి వస్తామని అనుకోవడం అవివేకమని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఆ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. అధికారం, హంగూ అర్భాటాలే తప్ప సామాన్య ప్రజలకు చేసిందేమిలేదన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అసమర్థ పాలన వల్లే నియోజకవర్గం ఈ రోజు ఇంత ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందన్నారు. నిరుద్యోగం పెరిగి, జీవనోపాది లేక యువత ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయారు. డ్రైనేజీ వ్యవస్థ అద్వాన్నంగా తయారయ్యింద న్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళిత బంధు, బిసి బంధు వంటి అనేక పథకాలను కేవలం బిఆర్ఎస్ కార్యకర్తలకు, అనుచరులకు మాత్రమే కేటాయించారని తెలిపారు. వరంగల్ నగరం ఎప్పటినుండో చిన్న వర్షాలకే ముంపుకు గురవుతున్నప్పటికీ ఇప్పటికీ కూడా శాశ్వత పరిష్కారం చూపలేకపోయారన్నారు. వరదల సమయంలో మాత్రమే హడావిడి చేయటం ఆతరువాత ఆ సమస్యను పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు ఏమోకం పెట్టుకొని ఆ రెండు పార్టీలు ఎన్నికల బరిలోకి వచ్చారని ప్రశ్నించారు. ఈ సారి ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ పాలన పట్ల ప్రలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. మరో మారు బిజెపి ప్రభుత్వం వస్తుందని, అదే విధంగా రాష్ట్రంలో కూడా వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేగ గెలిచాక కనీసం సామాన్య ప్రజలు వారి కష్టాలను, సమస్యలను చెప్పుకుందామంటె కూడా అందుబాటులో ఉండలేదన్నారు. తనని ఎమ్మెల్యేగ గెలిపించాలని డివిజన్ వాసులను కోరారు. నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేపిస్తానన్నారు. నగరానికి పరిశ్రమలను తీసుకొస్తానని, టెక్స్ టైల్ పార్కు పనులు త్వరితగతిన పూర్తవ్వడానికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వన్నాల వెంకటరమణ, గంటా రవికుమార్, సముద్రాల పరమేశ్వర్, కనుకుంట్ల రంజిత్, కాసు శిల్ప, పైర్ల ఆనంద్, రత్నం కృష్ణ కిషోర్, సుతారి గోపి, కోట సతీష్,గార్దస్ వినీత్, వనం భాగ్య,పైర్ల సుజన్, కిరణ్ కుమార్, ముప్పిడి పవన్, బైరి సంతోష్, మెరుగు ఉదయ్, తదితర బిజెపి నాయకులు డివిజన్ అధ్యక్షులు పదాధికారులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలస్తినాపై ఇజ్రాయిల్ దాడులు తక్షణమే ఆపాలి

**పాలకుర్తి, అక్టోబర్ 28, మనం న్యూస్ :** ఇజ్రాయిల్ పాలస్తీనా పై సాగిస్తున్న యుద్ధకాండను అమానుష దాడులను తక్షణమే ఆపాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిఐటియు సమావేశానికి రాజు అధ్యక్షతన సోమన్న పాల్గొని మాట్లాడుతూ గత 20 రోజులుగా ఇజ్రాయిల్ పాలస్తనాపై గాజాను కేంద్రంగా చేసుకొని బికార వైమానిక దాడులతో యుద్ధకాండను కొనసాగిస్తుందని. ఇజ్రాయిల్ అమానుష దాడుల్లో 2 వేల మందికి పైగా చిన్నారులతో సహా సుమారు 6000 మంది మృత్యువాత పడ్డారని. 78,000 మంది తీవ్రంగా గాయపడ్డారని. దాదాపు 10 లక్షల మంది శరణార్థులుగా మారారు. వేల సంఖ్యలో భవనాలు నీటిమట్టం అయ్యాయని. చిన్నారులు క్షేత్రగాతులకు వైద్యం అందించేందుకు ఆస్పత్రులకు జనరేటర్లుకు కావలసిన ఇంధనాన్ని కూడా సరఫరా కాకుండా అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రపంచవ్యాప్తంగా శాంతి కముకలు కోరుతున్న విధంగా పాలస్తనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలన్నారు. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లో బాధిత పాలస్తినా ప్రజానీకానికి కార్మిక వర్గం సంఘీభావం తెలుపాలన్నారు.

## భౌతిక కాయానికి నివాళులు అర్పించిన తేలు సారంగపాణి



**కాజిపేట్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** ఆర్టీసీ యూనియన్ లీడర్ టీఎస్ సింగ్ శనివారం సాయంత్రం ఐదు 25 నిమిషాలకు ప్రతిమ హాస్పిటల్ లో మృతి చెందగా తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి టీఎస్ సింగ్ స్వగృహం కాజీపేట లోని విష్ణుపురిలో భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

## ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరూరి



**వరంగల్, అక్టోబర్ 28, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతీ రాథోడ్ తో చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, సహచర ఎమ్మెల్యేలతో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కలిసి పాల్గొన్నారు.